పోలీసుల నిర్లక్ష్యంపై సీపీ, డీజీపీలకు ఫిర్యాదు

శంషాబాద్: బాలికను లైంగికంగా వేధిస్తున్న సంఘటనపై ఆర్‌జీఐఏ పోలీసులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని బాధితురాలి తండ్రి ఆందోళన వ్యక్తం చేశాడు. పోలీసుల దర్యాప్తు అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించాడు. ఈ విషయమై రాష్ట్ర డీజీపీ, సైబరాబాద్ సీపీలకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బాధిత బాలిక తండ్రి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ పట్టణంలోని ఓ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలో కుమార్తె (బాలిక)తో కలిసి దంపతులు నివాసముంటున్నారు. గతేడాది 2023 మే నెల నుంచి పక్కనే నివాసముంటున్న ఓ యువకుడు బాలికను వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. దీనిపై ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీన్ని పోక్సో కేసుగా నమోదు చేయకుండా 354డీగా నమోదు చేయడంతో బాధితులు హైకోర్టు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. విజిలెన్స్ విచారణ అనంతరం స్థానిక కోర్టు ఆదేశాల మేరకు అక్టోబర్‌లో ఆర్‌జీఐఏ పోలీసులు ఈ కేసును పోక్సో కేసుగా నమోదు చేసి..నవంబర్‌లో చార్జిషీట్ దాఖలు చేశారు. అయితే చార్జిషీట్‌లో చట్టవిరుద్ధంగా మైనర్ బాలిక వివరాలు, పేరు నమోదు చేయడంతో పాటు సాక్షులుగా నిందితుడి సంబంధిత వ్యక్తుల పేర్లు, స్థానికంగా లేని వ్యక్తుల పేర్లు నమోదు చేశారని బాలిక తండ్రి ఆరోపించారు. దీనిపై ఈ నెల 6న డీజీపీ, సీపీలకు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై తాను మరోమారు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు బాలిక తండ్రి తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మణికొండ: విద్యుత్ ఫీడర్ల మరమ్మతులు, కొత్త కనెక్షన్ల పనుల పనుల నేపథ్యంలో పలు కాలనీల్లో శనివారం అరగంట పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నార్సింగి ఏఈ సందీప్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 6.30 వరకు గండిపేట గ్రామం, బృందావన్‌కాలనీ, విల్లాగ్రీన్, ఉదయం 6.30 నుంచి 7 వరకు మంగలిగడ్డ, ఓఆర్‌ఆర్ సరీ్వసురోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఉదయం 7.30 నుంచి 8 గంటల వరకు వట్టినాగులపల్లి గ్రామం, 8 నుంచి 8.30 గంటల వరకు కోకాపేట 250 గజాలకాలనీ, ఓజీఎం, బాబుఖాన్ విల్లాస్, దంటు స్ట్రీట్, నియోపోలీస్ రోడ్‌లో, ఉదయం 8.30 నుంచి 9 గంటల వరకు వివేకానందనగర్, నార్సింగి హైట్స్, క్యూబా మజీద్ కాలనీ, సజ్జన్‌సింగ్ లేఅవుట్, శ్రీనగర్, గ్రేహౌండ్స్, ఈఐపీఎల్ విల్లాస్‌లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మైలార్‌దేవ్‌పల్లిలో..

మైలార్‌దేవ్‌పల్లి: వివిధ మరమ్మతుల కారణంగా ఈ నెల 18న (నేడు) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటేదాన్ అసిస్టెంట్ ఇంజినీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటేదాన్ 11కేవీ ఫీడర్ పరిధిలోని రాఘవేంద్రనగర్‌కాలనీ, అలీ మజీద్ ఏరియా, శాస్త్రీపురం ప్రాంతాల్లో శనివారం ఉదయం 8.30 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నేడే 'నార్సింగి'లో అవిశ్వాసం

- గోవా క్యాంప్ నుంచి వచ్చిన కౌన్సిలర్లు
- 10.30 గంటలకు చైర్‌పర్సన్‌పై 12.30కి వైస్ చైర్మన్‌పై సమావేశాలు
- పోలీసు బందోబస్తు ఏర్పాటు

మణికొండ: నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస ప్రత్యేక సమావేశాలు ఈ నెల 18 న (నేడు) జరగనున్నాయి. రాజేంద్రనగర్ ఆర్‌డీఓ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు చైర్‌పర్సన్ డి. రేఖాయాదగిరి అవిశ్వాసంపై సమావేశం నిర్వహిస్తారు. ఫలితం తర్వాత తిరిగి వైస్ చైర్మన్ జి. వెంకటేశ్‌యాదవ్ అవిశ్వాసంపై మధ్యాహ్నం 12.30 గంటలకు మరో మీటింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కౌన్సిల్ సమావేశం మందిరంలోకి కౌన్సిలర్లకు మాత్రమే అనుమతించనున్నారు. అవిశ్వాస ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

గోవా నుంచి వచ్చిన కౌన్సిలర్లు

నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో అవిశ్వాసం లేఖలపై సంతకాలు చేసిన 12 మంది కౌన్సిలర్లను గోవాలోని క్యాంప్‌లో ఉంచారు. అయితే సోమవారం గోవా ఎయిర్‌పోర్టు నుంచి సిటీకి వెళ్తుండగా కౌన్సిలర్లు ప్రయాణిస్తున్న వాహనానికి రోడ్డు ప్రమాదం జరగడంతో కొందరు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. దాంతో వారు శనివారం ఉదయం నేరుగా సమావేశానికి రావాల్సి ఉండగా గురువారం రాత్రే హైదరాబాద్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశం మేరకు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలోనే హైదరాబాద్‌లో క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. అందులోనే వారు ఉన్నట్టు తెలిసింది.

అవిశ్వాసం లాంఛనమే..

నార్సింగి మున్సిపాలిటీలో మొత్తం 18 మంది సభ్యులు ఉండగా అవిశ్వాసాలు నెగ్గేందుకు అవసరమైన మూడింట రెండో వంతు కౌన్సిలర్లు సంతకాలు చేశారు. వారంతా నేరుగా సమావేశానికి రానున్నారు. అవిశ్వాసం పెట్టిన వారిని మచ్చిక చేసుకునేందుకు బీఆర్‌ఎస్ నుంచి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వైపు నుంచి ఎలాంటి ప్రయత్నాలు లేకపోవడంతో అవిశ్వాసం నెగ్గే సూచనలే కనిపిస్తున్నాయి. అయితే జాతీయ స్థాయిలో బద్ధ శత్రువులైన కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి ఇద్దరు బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వడం సర్వత్రా చర్చానీయాంశంగా మారింది. అవిశ్వాసాన్ని ఎదుర్కొంటున్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌తో పాటు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు సమావేశాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.



పార్టీలకు అతీతంగా పనిచేశాం..



నార్సింగి మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నా పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశాం. అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేశాం. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన కొందరు కౌన్సిలర్లు అడ్డగోలుగా డబ్బు సంపాదించి, ఇప్పుడు తమ అక్రమాలు బయటకు వస్తాయనే భయంతోనే కాంగ్రెస్‌లో చేరి అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్నారు. బీఆర్‌ఎస్ నుంచి వెళ్లిన వారికి రూ. 25 లక్షలు, కాంగ్రెస్ వారికి రూ.20 లక్షలు ఇచిచ తమకు వ్యతిరేకంగా ఓటు వేయిస్తున్నారు. బీజేపీకి చెందిన ఇద్దరు సభ్యులు కూడా డబ్బుకు తలొగ్గి వారి పార్టీ నియమావళికి విరుద్ధంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం విడ్డూరం. పదవులు లేకపోయినా ప్రజా సేవ చేస్తాం.

–జి.వెంకటేశ్‌యాదవ్, వైస్ చైర్మన్, నార్సింగి మున్సిపాలిటీ

ప్రజా తీర్పును అమలు చేస్తున్నాం..



నార్సింగి మున్సిపాలిటీలో నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా 8 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. అయినా తమకు కౌన్సిల్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వలేదు. బీఆర్‌ఎస్ నుంచి ఆరుగురు సభ్యులే గెలిచినా అధికారం అండతో అప్పట్లో ఒక స్వతంత్ర సభ్యురాలి మద్దతు, బీజేపీ సభ్యుడిని సమావేశానికి రానివ్వకుండా చేసి, ఎమ్మెల్యే, ఎంపీ ఎక్స్ అఫిషియో ఓట్లతో అధికారం చేజిక్కించుకున్నారు. అప్పుడు జరిగిన తప్పును సరిచేస్తున్నాం. నార్సింగి మున్సిపాలిటీని తప్పకుండా చేజిక్కుంచుకుంటాం.

–కె. అశోక్‌యాదవ్, కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రభుత్వ స్థలాల వివరాలు ఇవ్వండి

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల వివరాలను తెలియజేయాలని కోరుతూ కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్ శుక్రవారం గండిపేట మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆర్‌టీఏ యాక్టు ప్రకారం బండ్లగూడ, సిఖిందర్‌గూడ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల సర్వే నంబర్లు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని అడ్డుకునేందుకే వివరాలు అందించాలని కోరనన్నారు.

పరిసరాల శుభ్రతకు సహకరించాలి



స్థానికులతో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవికుమార్

మైలార్‌దేవ్‌పల్లి: పరిసరాల శుభ్రతకు ప్రజలు సహకరించాలని రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవికుమార్ కోరారు. మధుబన్‌కాలనీ, శ్రీరామ్ కాలనీ మధ్యనున్న ఎర్రకుంట ప్రధాన రహదారికిరువైపులా పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహకారంతో సిబ్బందితో శుక్రవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీకి ప్రతిరోజు స్వచ్ఛభారత్ ఆటో వస్తుందని ప్రజలు తమ ఇంట్లోని చెత్తను పోగు చేసి ఆటోలోనే వేయాలన్నారు. ప్రజలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సహకారం అందిస్తే కాలనీల్లో చెత్త లేకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. శ్రీరాం కాలనీ ప్రజలు చెత్త సంచులను ఇష్టానుసారంగా పడేస్తుండడంతో వారం తిరిగే సరికి దుర్వాసన వస్తుందని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికుడు మునగపాటి చంద్రయ్య కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

యుద్ధ ప్రతిపాదికన చర్యలు





మట్టి దిబ్బలు, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న సిబ్బంది

అత్తాపూర్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం కురిసిన భారీ వర్షానికి ఇన్నర్ రోడ్డు మార్గాల్లో ఇసుక మేటలు పేరుకుపోయాయి. దీంతో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవికుమార్ పర్యవేక్షణలో సిబ్బంది పేరుకుపోయిన ఇసుకమట్టిని తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. అత్తాపూర్ రాంబాగ్ చింతల్‌మెట్ పాండురంగనగర్, సాయిబాబా నగర్ పోలీస్‌స్టేషన్ ప్రధాన రహదారిలో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆయా ప్రాంతాల్లో యుద్ధప్రాదికన పనులు చేపట్టారు.

ఇసుక దిబ్బల తొలగింపు..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులపై నిలిచిన వరదతో పాటు ఇసుక దిబ్బలను పూర్తిస్థాయిలో తొలగించినట్లు సర్కిల్ ఉప కమిషనర్ రవి కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఉప్పర్‌పల్లి, బెస్ట్ ప్రైస్, ఆరాంఘర్, రాజేంద్రనగర్, ఉడంగడ్డ, ఆరాంఘర్ రైల్వే బ్రిడ్జి ప్రాంతాల్లో వరద నిలిచి ఇసుక దిబ్బలు పేరుకుపోయారన్నారు. శుక్రవారం ఉదయం స్పెషల్ డ్రైవ్ చేపట్టి పూర్తిగా తొలగించామన్నారు. ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని రోడ్డుకిరువైపులా వేయవద్దని, తమ ఇంటి వద్దకు వచ్చే రిక్షా కార్మికులకు అందించాలన్నారు. వ్యాపారులకు సైతం పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు.

నిర్మాణాల పరిశీలన

శంషాబాద్: పట్టణంలోని సిద్ధాంతి ఆలయ సమీపంలో ఊరచెరువు వైపునకు వెళ్లే నీటి ప్రవాహానికి కొందరు అడ్డంగా నిర్మాణాలు చేపట్టారనే ఫిర్యాదుతో మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు శుక్రవారం పరిశీలించారు. పై ప్రాంతాల నుంచి వచ్చే నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాలు తొలగించాలని సూచించారు. ఈ మేరకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తామని ఆయన తెలిపారు.

ఎంజీఐటీలో కృత్రిమ మేధ సాంకేతిక క్లబ్ ఆవిష్కరణ



క్లబ్‌ను ఆవిష్కరించి మాట్లాడుతున్న అతిథి

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (కృత్రిమ మేధ) టెక్నాలజీ క్లబ్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ విస్కాన్సిన్ ప్రొఫెసర్ శివరుద్రరాజు, గౌరవ అతిథిగా డార్విన్ సెంటర్ బీబీపీఎల్‌కు చెందిన ఉదయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు కృత్రిమ మేథ సంబంధిత పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, అధ్యాపకుల సందేహాలను నివృత్తి చేశారు. రాబోయే యుగం కృత్రిమ మేధదేనని దానిపై ఇంజినీరింగ్ విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, రీసెర్చ్, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్, ప్రొఫెసర్ ఫణిరాజ్, కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంషాబాద్ వాటర్‌మెన్‌లకు ప్రశంసా పత్రం



వాటర్‌మెన్లు నగేశ్, యాదగిరిని అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తదితరులు

శంషాబాద్: హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో శంషాబాద్ వాటర్‌మెన్‌లుగా పనిచేస్తున్న డి. నగేశ్, యాదగిరికి ప్రశంసా పత్రాలు అందజేశారు. వర్షపు నీటి నిల్వ, ఇంకుడు గుంతలు, నీటి వృథా సంబంధిత అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో శంషాబాద్ వాటర్‌మెన్లు ఇచ్చిన సమాధానాలు, సూచనలకు గాను వారిని హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు ఉన్నతాధికారులు సత్యనారాయణ, రాజేందర్ అభినందించారు. దీంతో వారిని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. సుమన్‌రావు, ఏఈ నరేశ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య వాటర్ సప్లయ్ సూపర్ వైజర్ దశరథ్ అభినందించారు.

డ్రోన్ వినియోగంపై శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో జూన్ 1, 2 తేదీల్లో రెండు రోజుల పాటు డ్రోన్ వినియోగంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్స్ మేనేజర్ రాహుల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 8 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొనొచ్చని పేర్కొన్నారు. మొదటి రోజు డ్రోన్ విడి భాగాలను సిద్ధం చేయడం, విమానానికి డ్రోన్‌ను సిద్ధం చేయడం, డ్రోన్ వినియోగంలో నియమ నిబంధనలను వివరిస్తామని, రెండో రోజు డ్రోన్ నడిపించే విధానంపై శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం సర్టిఫికెట్ అందిస్తామన్నారు. దీనికి అదనంగా ఐదు రోజుల డీజీసీఏ ఆమోదించిన డ్రోన్ పైలెట్ శిక్షణ కోర్సు, ఇక్రిశాట్, ఎన్‌ఆర్‌ఎస్‌ఈ సహకారంతో వ్యవసాయ, సర్వే సంబంధిత శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం మొబైల్ నెంబరు 9783333978, ww.droneacademy.telangana.gov.in సందర్శించాలని సూచించారు.

వైశ్య లైమ్‌లైట్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, సిటీబ్యూరో: ప్రతిష్టాత్మకమైన 'వైశ్య లైమ్‌లైట్ అవార్డు'ల కోసం ఈ ఏడాది నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన విశిష్టమైన వైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు లైమ్ లైట్ 2024 అవార్డులను అందిస్తున్నట్లు వ్యవస్థాపకులు ఎమ్మడి శివ కుమార్ తెలిపారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, మానేపల్లి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో జూన్ నెలలో ఫిల్మ్ నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్స్ వేదికగా అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులను నామినేట్ చేయడానికి https://www.vysyalimelightawards.comలో సంప్రదించాలని, దరఖాస్తులకు ఈ నెల 25 చివరి తేదీగా పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ గౌరీ సతీశ్

బండ్లగూడ: ఉత్తమ ఆలోచనలు ఉంటేనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విజ్ఞాన్ కళాశాలల చైర్మన్ గౌరీ సతీశ్ అన్నారు. బండ్లగూడలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ మేళాలో విప్రో, ఫ్లిప్‌కార్ట్, యాక్సిస్ బ్యాంక్, అమెజాన్, టీమ్ లీస్ డిజిటల్, ఎస్‌ఎం ఫౌండేషన్, పీఎస్‌వీ తదితర సంస్థలు సుమారు 179 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 26 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా గౌరీ సతీశ్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. అవకాశాలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మానస, శ్రీలత, జ్యోతి, స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



బండ్లగూడ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు కార్పొరేటర్ ముద్దం రాముకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ డివిజన్‌లో కరెంట్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. దీంతో కార్పొరేటర్ స్పందించి నూతన స్తంభాలు ఏర్పాటు చేసి వీధిదీపాలు అమర్చుతామని హామీనిచ్చారు.

మహిళ అదృశ్యం



సమీనా సుల్తానా

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శాస్త్రీపురం మిలాన్ కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ ఆమీర్, సమీనా సుల్తానా భార్యాభర్తలు. గురువారం ఉదయం 4 గంటల సమయంలో సమీనా సుల్తానా ఇంట్లో నుంచి వెళ్లింది. రాత్రి అయిన తిరిగి రాలేదు. దీంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగలు చోరీ చేశారని... సిబ్బందిని చితకబాదారు

శ్రీజ్యువెలర్స్ యజమాని అరెస్టు

బంజారాహిల్స్: ఆభరణాల షాపులో రూ. 40 లక్షల విలువైన నగలు చోరీ చేశారని ఆరోపిస్తూ షోరూం యజమాని తన సిబ్బందిని హాకీ స్టిక్, బెల్టులతో చితకబాదిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కిషన్‌బాగ్‌కు చెందిన ఆనంద్‌కుమార్ కుప్పె జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్–36లోని శ్రీజ్యువెలర్స్‌లో క్వాలిటీ చెకింగ్ పర్సన్‌గా పనిచేస్తున్నాడు. అతడికి అసిస్టెంట్‌గా సంతోష్‌రావు పనిచేస్తున్నాడు. ఈ నెల 8న ఆడిట్ నిర్వహించగా రూ. 40 లక్షల విలువైన ఆభరణాలు చోరీకి గురైనట్లుగా తేలింది. సదరు నగలను ఆనంద్‌కుమార్, సంతోష్‌రావు తస్కరించారని అనుమానించారు. దీంతో ఈ నెల 15న సంస్థ యజమాని అభిషేక్ అగర్వాల్, మేనేజర్ రామకృష్ణ, వర్క్‌షాప్ మేనేజర్ రాజేష్‌వ్యాస్, టి.సతీష్ తదితరులు ఆనంద్‌కుమార్, సంతోష్‌రావులను దుకాణం మూడో అంతస్తులోకి తీసుకెళ్లి హాకీ స్టిక్స్‌తో చితకబాదారు. అంతటితో ఆగకుండా బెల్టులు తీసి రక్తం వచ్చేలా కొట్టారు. తీవ్రంగా గాయపడిన వీరు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు అభిషేక్ అగర్వాల్, రామకృష్ణ, రాజేష్, సతీష్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇప్పుడు అంతర్జాతీయ షాపింగ్ మాల్
మన శంకర్‌పల్లి లో
నేడే
శుభారంభం
నేహాశెట్టి చే
(DJ టిల్లు ఫేమ్)
ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న
ప్రజా ప్రతినిధులకు ఇదే మా స్వాగతం
ఇక ప్రతిరోజు..
ఫ్యాషన్ ఫెస్టివల్
అంతర్జాతీయ ఫ్యాషన్స్ ₹99 నుండి ప్రారంభం
శంకర్‌పల్లి
చందన బ్రదర్స్
షాపింగ్ మాల్
సంగారెడ్డి రోడ్
Ph. : 08417-299999
ప్రారంభోత్సవ ఆఫర్లు మిస్ కాకండి...
కథాకళి ₹299 1 PIECE
జ్యూట్ కాటన్ ₹499 1 PIECE
సౌత్ కాటన్ ₹599 1 PIECE
కోవై కాటన్ ₹555 1 PIECE
అవినాష్ కాటన్ ₹699 1 PIECE
ఇక్కత్ సీకో ₹799 1 PIECE
కొల్లం సీకో ₹999 1 PIECE
కంచి కాటన్ ₹666 1 PIECE
గోపురం కాటన్ ₹888 1 PIECE
మల్లై కాటన్ ₹499 1 PIECE
డ్రెస్‌మెటీరియల్స్ ₹599 2 PIECES
డ్రెస్‌మెటీరియల్స్ ₹699 2 PIECES
డ్రెస్‌మెటీరియల్స్ ₹799 2 PIECES
కుర్తీస్ ₹499 5 PIECES
లెగ్గిన్స్ ₹499 3 PIECES
పటియాలా సూట్ ₹1100 2 PIECES
చున్నీస్ ₹499 7 PIECES
జార్జెట్ ప్రింట్ ₹444 3 PIECES
షిఫాన్ ప్రింట్ ₹500 3 PIECES
మార్బుల్ ప్రింట్ ₹555 3 PIECES
సల్వార్ సూట్స్ ₹1300 2 PIECES
కిడ్స్‌వేర్ ఆఫర్స్
బాయ్స్ జీన్స్ ₹777 2 PIECES
బాయ్స్ జీన్స్ ₹888 2 PIECES
బాయ్స్ షర్ట్స్ ₹699 2 PIECES
గర్ల్స్ జీన్స్ ₹799 2 PIECES
గర్ల్స్ టాప్స్ ₹349 2 PIECES
గర్ల్స్ లాంగ్ స్కర్ట్స్ ₹599 2 PIECES
ప్రింటెడ్ లెగ్గింగ్స్ ₹333 2 PIECES
గర్ల్స్ లాంగ్ స్కర్ట్స్ ₹649 2 PIECES
గర్ల్స్ కాటన్ ఫ్రాక్స్ ₹444 2 PIECES
బాయ్స్ టి-షర్ట్స్ ₹249 2 PIECES
బాయ్స్ షార్ట్స్ ₹249 2 PIECES
గర్ల్స్ టి-షర్ట్స్ ₹249 2 PIECES
గర్ల్స్ షార్ట్స్ ₹249 2 PIECES
గర్ల్స్ లెగ్గిన్స్ ₹249 2 PIECES
బాయ్స్ షర్ట్స్ ₹799 2 PIECES
మెన్స్‌వేర్ ఆఫర్స్
మెన్స్ షర్ట్స్ ₹999 4 PIECES
మెన్స్ షర్ట్స్ ₹999 3 PIECES
మెన్స్ షర్ట్స్ ₹999 2 PIECES
మెన్స్ జీన్స్ ₹999 2 PIECES
మెన్స్ జీన్స్ ₹1099 2 PIECES
మెన్స్ ట్రౌజర్స్ ₹999 2 PIECES
మెన్స్ ట్రౌజర్స్ ₹1099 2 PIECES
మెన్స్ టి-షర్ట్స్ ₹999 2 PIECES
ఫార్మల్ ట్రౌజర్స్ ₹999 2 PIECES
మెన్స్ టి-షర్ట్స్ ₹999 5 PIECES
షార్ట్స్ ₹399 2 PIECES
* T&C Apply
పెళ్ళి పట్టు చీరలు ॥ హై-ఫ్యాన్సీ శారీస్ ॥ సల్వార్స్ ॥ డ్రెస్‌మెటీరియల్స్ ॥ గాగ్రాచోళీలు ॥ మెన్స్‌వేర్ ॥ కిడ్స్‌వేర్ ॥ ఫర్నిషింగ్ ॥ ఎథినిక్‌వేర్